ఉత్తమ ఫలితాలు సాధించాలి

విద్యాధికారి శంకర్ ను సన్మానిస్తున్న ప్రిన్సిపాల్

మర్పల్లి, డిసెంబర్ 6: ఇంటర్ విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించాలంటే ఈ 90 రోజులు కష్టపడి చదువాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి శంకర్ అన్నారు.. శుక్రవారం మండలంలోని జూనియర్ కళాశాలను ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులకు తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ స్వర్ణలత, అధ్యాపకులు పండరీ నాథ్, మూసాఖాన్, భాస్కర్, కార్తీక, శ్రీనివాస్ పాల్గొన్నారు

పశువుల్లో గర్భ కోశ వ్యాధులకు చికిత్స

కొడంగల్, డిసెంబర్ 6: పశువుల్లో ఏర్పడే గర్భకోశ వ్యాధుల నివారణకు సంబంధించి పశువైద్యాధికారులు చికిత్సను స్థానిక పశువైద్య ఆసుపత్రిలో అందజేశారు. ఈ సందర్భంగా వెటర్నరీ ఏడీ డా.నోహా మాట్లాడుతూ పశువుల్లో ఏర్పడే గర్భకోశ వ్యాధులపై రైతులకు పూర్తి అవగాహన కల్పించడంతో పాటు పశువులకు గర్భకోశ వ్యాధుల చికిత్స చేసినట్లు తెలిపారు. గర్భకోశ వ్యాధుల నివారణ వల్ల పశువుల సంతతి పెరగడంతో పాటు పశువుల్లో ఆరోగ్యం నెలకొంటుందన్నారు. దాంతో పాడి పశువుల్లో పాల ఉత్పత్తి, పశు సంతతి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్యులు డా.పరమేశ్‌తో పాటు సిబ్బంది వెంకటయ్య, శేఖర్, ప్రసాద్, పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

వెటర్నరీ వైద్యులు లేక పశువులు మృత్యువాత

కులకచర్ల, డిసెంబర్ 6 : మండలంలో వెటర్నరీ వైద్యులు లేక పశువులు మృత్యువాత పడుతున్నాయని పీఎన్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు రాఘవేందర్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఘనాపూర్ గ్రామానికి చెందిన ల్యాగల వెంకటయ్య అనే రైతు తన గేదె అస్వస్థతకు గురికావడంతో మండల కేంద్రానికి తీసుకువస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందిందన్నారు. మండలంలో ప్రతి క్లస్టర్‌కు ఒక వెటర్నరీ వైద్యుడిని నియమించి పశువులకు వైద్యం అందించాలన్నారు. అప్పులు చేసి పశువులను తీసుకువస్తున్న వారికి పశువులకు రక్షణ లేక మృత్యువాత పడుతున్నాయని దీంతో రైతులు అప్పుల పాలవుతున్నారన్నారు.

ముత్తయిదువలకు పాదపూజ

బషీరాబాద్, డిసెంబర్ 6 : దళిత సామాజిక వర్గానికి చెందిన 108 మంది ముత్తైదువులకు(సువాసినులకు) పాదపూజ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలంగాణ సాధు పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు, దామర్‌చేడ్ భవానీనగర్ మాణికేశ మహాసంస్థానం పీఠాధిపతి శంకర్‌స్వామీజీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9:30 గంటలకు తాండూరులోని తులసీ గార్డెన్‌లో జరిగే కార్యక్రమంలో గోపూజ, యజ్ఞం, అన్నప్రాదం ఉంటుందని పేర్కొన్నారు. సమానత్వమే సనాతన ధర్మం, సనాతన ధర్మంలో కుల, జాతిభేదాలకు తావులేదని, సర్వసమానత్వమే సనాతన ధర్మమని నిరూపించేందుకు కార్యక్రమాన్ని జరుపుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గంగాపురం, నిజామాద్, భద్రాచలం, శ్రీశైలం, దండోతి, గుల్బర్గా, నల్గొండలకు చెందిన స్వామీజీలు, మాతీజీలు పాల్గొంటున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని తెలిపారు

ఇసుకను అక్రమంగా తరలిస్తే చర్యలు

యాలాల, డిసెంబర్6: అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ గిరి హెచ్చరించారు. మండల పరిధిలోని బెన్నూరు గ్రామ శివారు నుంచి రాత్రి 11 గంటల 30 నిమిషాల ప్రాంతంలో ఓ ట్రాక్టర్‌ను ఆపి తనిఖీ చేయగా ఎలాంటి అనుమతి పత్రాలు చూపించక పోవడంతో టాక్టర్‌ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ గిరి తెలిపారు.

వివాహిత అదృశ్యం

యాచారం, డిసెంబర్ 6: పనికి వెళ్లిన ఓ వివాహిత అదృశ్యమైన సంఘటన మండలంలోని మాల్ బస్టాండ్‌లో చోటు చేసుకుంది. దీనికి సంబంధించి సీఐ నరసింహారావు తెలిపిన కథనం ప్రకారం..మంచాల మండలం దాత్‌పల్లి గ్రామపంచాయతి వేంకటేశ్వరతండాకు చెందిన జాటోతు ధనమ్మ అనే మహిళ 13ఏళ్ల క్రితం తన కూతురు కవిత (30)ను కడ్తాల్ మండలం మేడారంతండాకు చెందిన సబావత్ బాలాజీతో వివాహం జరిపించింది. వారికి ఇద్దరు కూతుళ్లు, ఒక కుమారుడు ఉన్నారు. భార్యభర్తల మధ్య ఇటీవల కుటుంబ తగాదాలు నెలకొన్నాయి. భర్తతో గొడవపడిన కవిత తన తల్లి ధనమ్మ ఇంటికి వచ్చింది. నవంబర్18న ధనమ్మ పెద్ద కొడుకు జాటోత్ భాస్కర్ కవితను మండంలంలోని మాల్ బస్తాండ్ వద్ద దింపి వెళ్లాడు. అనంతరం పనికి వెళ్లిన కవిత తిరిగి ఇంటికి రాలేదు. ఆమె కుటుంబ సభ్యులు, బంధు మిత్రుల ఇండ్ల వద్ద, పలు ప్రాంతాలలో వెతికినా ఫలితం లేకుండా పోయింది. దీంతో కవిత తల్లి ధనమ్మ యాచారం పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి

- మాజీ ఎమ్మెల్యేలు కొప్పుల మహేశ్‌రెడ్డి, మెతుకు ఆనంద్
- వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన నేతలు

పరిగిలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

వికారాబాద్‌లో నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

పరిగి, డిసెంబర్ 6: రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం అంబేద్కర్ 68 వ వర్ధంతి సందర్భంగా పరిగిలోని ఆయన విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్‌తో కలిసి మహేశ్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారం తెలంగాణ ఏర్పా టు జరిగిందన్నారు. చిన్న రాష్ట్రాల ఏర్పాటును ఆనాడే అంబేద్కర్ గుర్తించా రని పేర్కొన్నారు. మహనీయుల అడుగుజాడల్లో నడుస్తూ, వారి ఆశయాల సాధన లక్ష్యంగా ముందుకు సాగుదామని తెలిపారు.

అంబేద్కర్‌కు నివాళులర్పించిన వారిలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఎస్.భాస్కర్, బీఆర్ఎస్ నాయకులు బి.రవి కుమార్, తాహెర్‌అలీ, ఆసిఫ్, పీఆర్‌టీ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్‌నాథ్, పీఆర్‌టీయూ మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు బుగ్గయ్య, రాకేశ్, అంబేద్కర్ విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు ముత్యప్ప, ప్రధాన కార్యదర్శి మంచన్‌పల్లి శ్రీనివాస్, తెలం గాణ మాదిగ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు వెంకటయ్య, స్వేరోస్ ఇంట ర్నేషనల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు లక్నాపూర్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

వికారాబాద్: అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయా లని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. శుక్రవారం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పిం చారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, సురేశ్, గయాజ్, అశోక్, బాబ్యానాయక్, కాశయ్య, శ్రీనివాస్‌గౌడ్, వేణుగోపాల్‌రెడ్డి, కిశోర్ పాల్గొన్నారు. ప్రజలు రాజ్యాధికారం సాధించడమే అంబేద్కర్‌కు ఇచ్చే ఘనమైన నివాళి అని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ రవీందర్ తెలిపారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్లు వెంకటేశ్, మల్లికార్జున్, జిల్లా కోశాధికారి ఎల్లయ్య మహారాజ్, వివిధ మండల కన్వీనర్లు, కో కన్వీనర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బంట్వారం: కోటిపల్లి, బంట్వారం మండలాల్లోని పలు గ్రామాల్లో అంబేద్కర్ వర్ధంతిని యువజన సంఘాల నాయకులు, వివిధ రాజకీయా నాయకులు ఘనంగా జరుపుకొన్నారు. బార్వాద్, రాంపూర్, కోటిపల్లి, ఎన్నారం గ్రామాలతో పాటు, బంట్వారం మండలంలోని తొరుమామిడి, బస్వాపూర్,బొపునారం రొంపల్లి, సల్బత్తాపూర్ తదితర గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమా లలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు.

మర్పల్లి: మర్పల్లి మండల కేంద్రంతో పాటు పట్లూర్ తదితర గ్రామాల్లో అంబేద్కర్ యువజన సంఘాల అధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులరించారు. అనంతరం మర్పల్లి అసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

దోమ: మండల పరిధిలోని బొంపల్లి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంఈవో వెంకట్ అంబే ద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. మండల కేంద్రంలో సీసీఎం నాయకులు, అంబేద్కర్ యువజన సంఘం నాయ కులు అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బొంపల్లి మాజీ ఎంపీటీసీ రాములు,కార్యదర్శి మీనా, సీసీఎం నాయకులు సత్తయ్య, రఘురామ్, అంబేద్కర్ యువజన సం ఘాల నాయకులు శేఖర్, వెంకటయ్య, రమేశ్, బాల్‌రాజ్, ఆయా గ్రామాల పెద్దలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కొడంగల్: కొడంగల్, బొంరాస్‌పేట మండలాల్లో అంబేద్కర్ సం ఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి ఘటించారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘాల అధ్యక్షుడు రమేశ్ బాబు ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు సూర్య నాయక్‌తో పాటు అం బేద్కర్ సంఘాల సభ్యులు సాయిలు, కృష్ణంరాజు, వెంకటేశం, నయూం, అశోక్, ఫకీరప్ప, చిన్నయ్య, కనకప్ప, ప్రవీణ్, కౌన్సిలర్ రమేశ్ బొంరాస్‌పేట అధ్యక్షుడు ప్రకాశ్, మాజీ జడ్పీటీసీ తిరుపతయ్య, జి మల్లేశ్, వెంకటయ్య, నర్సింహులు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

కులకచర్ల: కులకచర్ల మండల కేంద్రంలో పెద్ద గేటు చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర పలువురు నాయకులు, యువజన సంఘాల సభ్యులు నివాళులర్పించారు. భారత రాజ్యాంగ రచనలో అంబేద్కర్ పాత్రపై పలువురు మాట్లాడారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరికి ఆదర్శమని, ఆయన ఆశయాలను అనుసరించాలన్నారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, యువజన సంఘాల సభ్యులు, గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి

చెంగోల్‌లో మగ్గం వర్క్ శిక్షణ పూర్తి చేసిన మహిళలతో సమావేశం

తాండూరు రూరల్, డిసెంబర్ 6 : మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించేందుకు మగ్గమ్ వర్క్స్ తోడ్పడుతుందని బీఆర్ఎస్ తాండూరు నియోజకర్గ మహిళా కన్వీనర్ శకుంతలాదేశ్‌పాండే అన్నారు. శుక్రవారం తాండూరు మండలం, చెంగోల్ గ్రామంలో గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ చిలుకూరు (ఎస్‌బీఐ) ఆధ్వర్యంలో మహిళలు నిర్వహించిన మగ్గం వర్క్స్ ముగింపు శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకర్గంలోని అన్ని మండలాల్లోని మహిళలకు మగ్గం వర్క్స్ శిక్షణ పూర్తి చేయాలనే లక్ష్యాన్ని పెట్టుకున్నామన్నారు. ఇప్పటి వరకు మూడు విడతలుగా మహిళలకు మగ్గం వర్క్స్‌పై శిక్షణ పూర్తి చేశామని తెలిపారు. గతంలో బషీరాబాద్,తాండూరు మండలాల్లో మహిళలకు శిక్షణ ఇచ్చామన్నారు. ప్రస్తుతం చెంగోల్ గ్రామంలో 30 మంది మహిళలకు మగ్గమ్ వర్క్స్ పై శిక్షణ పూర్తి చేశామని వివరించారు. శిక్షణ పూర్తి చేసిన వారికి సర్టిఫికేట్లు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో ట్రైనర్ కుమారీ తదితరులు ఉన్నారు.

మేలురకం గడ్డితో పాల ఉత్పత్తి మెరుగు

దోమ,డిసెంబర్ 6 పాడి పశువులకు ఆహారంగా మేలురకం గడ్డిని అందించడం ద్వారా పాల ఉత్పత్తి మెరుగుపడుతుందని ప్రాంతీయ పశుగ్రాస కేంద్రం హైదరాబాద్ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ అంజూ భసరా అన్నారు. మండల పరిధిలోని శివారెడ్డిపల్లి గ్రామంలో పాడి రైతులతో సమావేశమైన అధికారులు పాల ఉత్పత్తి పెంచడానికి తీసుకోవలసిన చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు మార్కెట్‌లో లభించే రకరకాల దానాల స్థానంలో మేలు రకం గడ్డిని పెంచి పశువులకు మేతగా వేసినట్లయితే పాల ఉత్పత్తి పెరుగుతుందని సూచించారు. పోషక విలువలు కలిగిన స్వల్ప కాలిక రకాలైన పీసీ 23,ధీర్ఘకాలిక రకాలైన కో 29,సూపర్ నేపియర్ వంటి గడ్డి జాతులు ఉత్తమమన్నారు.ఈ కార్యక్రమంలో మురళీధర్‌రెడ్డి, రాంరెడ్డి, నర్సింహులు, రాంచంద్రయ్య పాల్గొన్నారు.

అస్కీలో నిధుల గోల్‌మాల్

రిటైర్డు డైరెక్టర్ లక్ష్మి అరెస్ట్

సిటీబ్యూరో, డిసెంబర్ 6(నమస్తే తెలంగాణ): నకిలీ ఇన్‌వాయిస్‌లతో అస్కీలో నిధులు గోల్‌మాల్ చేసిన మాజీ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.లక్ష్మిని సీసీఎస్ పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. సీసీఎస్ డీసీపీ శ్వేత కథనం ప్రకారం.. రాజ్‌భవన్ రోడ్డులోని అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా(అస్కీ) ఆధ్వర్యంలో కొనసాగుతున్న హ్యూమన్ రిసోర్స్ డెవలప్‌మెంట్ అండ్ సెంటర్ ఫర్ అగ్రికల్చర్ రూరల్ డెవెలప్‌మెంట్ రిటైర్డ్ డైరెక్టర్ బి.లక్ష్మి పనిచేసిన సమయంలో తెలిసిన వారి ద్వారా నకిలీ ఇన్‌వాయిసులు తీసుకొని నిధులు గోల్‌మాల్ చేసినట్లు అస్కీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ బి.జగదీశ్ సీసీఎస్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. దర్యాప్తులో తనకు తెలిసిన వారి ద్వారా వివిధ వస్తువుల కొనుగోలుకు ఇన్‌వాయిసులు తెప్పించుకున్నట్లు బయటపడింది. ఆ ఇన్‌వాయిసుల ఆధారంగా వస్తువులు కొనుగోలు చేసినట్లు, ఆయా ఇన్‌వాయిసులు అందించిన వారి ఖాతాల్లోకి అస్కీ నుంచి నిధులు బదిలీ చేశారు. ఆ తరువాత వారు నిధులు డ్రా చేసి తిరిగి లక్ష్మికి అప్పగించినట్లు, దీనికి ఆమె పీఏ రవికుమార్ సహకరించినట్లు దర్యాప్తులో తేలిందన్నారు. 2021 నుంచి 2024 మధ్య నిధులు గోల్‌మాల్ జరిగినట్లు దర్యాప్తులో వెల్లడి కావడంతో మణికొండ, డాలర్ హిల్స్‌లో నివాసముంటున్న బి.లక్ష్మి అలియాస్ భాగ్యలక్ష్మిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

అశ్లీల వీడియోలు చూపిస్తూ వేధింపులు

భర్తపై భార్య ఫిర్యాదు..కేసు నమోదు

బంజారాహిల్స్, డిసెంబర్ 6: భార్యను అసహజ శృంగారానికి ఒత్తిడి చేయడమే కాకుండా అశ్లీల వీడియోలు చూపిస్తూ వేధింపులకు గురి చేస్తున్న భర్తతోపాటు వరకట్న వేధింపులకు పాల్పడిన అత్తింటివారిపై ఫిలింనగర్ పోలీసులు గృహహింస చట్టం కింద కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. అత్తాపూర్‌కు చెందిన యువతి(19)కి ఏడాది కిందట షేక్‌పేట డైమండ్ హిల్స్‌కు చెందిన ఖలీముల్లా ఖలీల్ అహ్మద్‌తో వివాహం జరిగింది. పెండ్లయినప్పటి నుంచి భార్యకు పోర్న్ వీడియోలు చూపిస్తూ అసహజ శృంగారానికి ఒత్తిడి చేయడంతోపాటు అత్తామామలు, ఆడపడుచులు, మరిది ఆమెను వేధిస్తున్నారు. భార్యాభర్తలు సన్నిహితంగా ఉన్న ఫొటోలు, వీడియోలు ఇటీవల ఖలీల్ అహ్మద్ బావ ఫోన్‌లో కనిపించడంతో షాక్‌కు గురైన బాధిత యువతి ఇదేంటని ప్రశ్నించింది. దీంతో బెడ్‌రూమ్‌లో రహస్య కెమెరాలు పెట్టామని, ఈ వీడియోలు సోషల్ మీడియాలో పెడ్తామంటూ అతడు హెచ్చరించాడు. ఈ విషయాన్ని భర్తకు చెప్పినా పట్టించుకోలేదు. పైగా పెండ్లి సమయంలో పుట్టింటి వారు పెట్టిన బంగారు ఆభరణాలను అత్తింటి వారు లాక్కుకొని అదనపు కట్నం తేవాలని వేధిస్తున్నారు. దీంతో పెండ్లయిన రెండు నెలలకే పుట్టింటికి వెళ్లిపోయింది. కాగా, ఇటీవల భర్త ఖలీల్ అహ్మద్ నుంచి విడాకుల నోటీస్ రావడంతో తనకు జరిగిన అఘాయిత్యాలపై బాధితురాలు ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. భర్తతోపాటు అతడి కుటుంబసభ్యులపై 498(ఏ), 354(సి), 354(ఏ), 506 ఐపీసీతోపాటు వరకట్న వ్యతిరేక చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఘనంగా స్వయంపరిపాలనాదినోత్సవం

దోమ, డిసెంబర్ 6: మండల పరిధిలోని పాలేపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులు స్వయం పరిపాలనా దినోత్సవాన్ని జరుపుకొన్నారు. విద్యార్థులు ఒక రోజు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. కార్యక్రమంలో హెచ్ఎం రాంచంద్రారెడ్డి, ఉపాధ్యాయులు అనురాధ, నర్సింహులు, మల్లమ్మ పాల్గొన్నారు.

పెండ్లికి తెచ్చిన బంగారం చోరీ

బంధువుల అరెస్టు.. సొత్తు స్వాధీనం... వివరాలు వెల్లడించిన ఏసీపీ



వివరాలు వెల్లడిస్తున్న ఆసిఫ్‌నగర్ ఏసీపీ విజయ్ శ్రీనివాస్

మెహిదీపట్నం, డిసెంబర్ 6: పెండ్లికి తెచ్చిన బంగారాన్ని దొంగిలించిన బంధువులను ఆసిఫ్‌నగర్ పోలీసులు 24 గంటల్లో పట్టుకుని దొంగిలించిన 20 తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. ఏసీపీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆసిఫ్‌నగర్ ఏసీపీ విజయ్ శ్రీనివాస్, ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, అదనపు ఇన్‌స్పెక్టర్ పి.రఘునాథ్ రావు, ఎస్ఐ హైమాతో కలిసి వివరాలు వెల్లడించారు. ఆసిఫ్‌నగర్ సైతాన్ గల్లీలో నివసించే డి.శివనందు(26) తన సోదరి పెండ్లికి సుమారు 20 తులాల బంగారు ఆభరణాలు కొనుగోలు చేశారు. పెండ్లికి బంధువులు ఖమ్మం జిల్లా నేలకొండపల్లికి చెందిన బి.వైష్ణవి(23), కృష్ణా జిల్లా కంచికచెర్లకు చెందిన విజయకుమారి(41) వచ్చారు. అయితే గురువారం తెల్లవారుజామున వీరు బంగారు ఆభరణాలు ఉన్న గదిలో నిద్రించారు. నిద్రలో నుంచి లేచి ఆభరణాలను చోరీ చేసి పారిపోయారు. ఈ విషయం గమనించిన శివనందు గురువారం సాయంత్రం ఆసిఫ్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు వైష్ణవి, విజయ కుమారిలను శుక్రవారం మధ్యాహ్నం పట్టుకున్నారు. వీరి నుంచి దొంగిలించిన బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కేసును 24 గంటల్లో చేధించిన ఆసిఫ్‌నగర్ పోలీసులను దక్షిణ, పశ్చిమ మండలం డీసీపీ చంద్రమోహన్, ఆసిఫ్‌నగర్ ఏసీపీ విజయ్ శ్రీనివాస్ అభినందించారు.

రేషన్ బియ్యం పట్టివేత

యాచారం, డిసెంబర్ 6: అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని యాచారం పోలీసులు శుక్రవారం రాత్రి పట్టుకున్నారు. దీనికి సంబంధించి సీఐ నరసింహారావు తెలిపిన కథనం ప్రకారం..మండలంలోని మొండిగౌరెల్లి గ్రామంలో పోలీసులు అనుమానస్పదంగా ఉన్న ఓ ఆటోను గమనించారు. అక్కడి వెళ్లి చూడగా ఆటోలో పాలిథిన్ బస్తాలు ఉన్నాయి. అందులో ఏంటని పోలీసులు ప్రశ్నించగా వారి వద్ద నుంచి సమాధానం రాకపోవడంతో వెళ్లి పరిశీలించారు. అందులో రేషన్ బియ్యం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. అక్రమంగా బియ్యం తరలిస్తున్న కడ్తాల్ మండలం పల్లెచెల్కతండాకు చెందిన విస్లావత్ మోతీలాల్, విస్లావత్ మణిపాల్‌లను అదుపులోకి తీసుకున్నారు. బియ్యంతో పాటు ఆటోను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వానరానికి అంత్యక్రియలు

దోమ, డిసెంబర్ 6: వానరానికి అంత్యక్రియలు నిర్వహించిన ఘటన దోమ మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో చోటు చేసుకున్నది. మోత్కూర్ గ్రామంలో అస్వస్థతకు గురై ఓ వానరం (కోతి) మృతి చెందగా గమనించిన ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు, గ్రామ ప్రజలు, పంచాయితీ సిబ్బంది ఆ వానరానికి డప్పు వాయిధ్యాలతో అంతిమ యాత్ర నిర్వహించి అంత్యక్రియలు చేశారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు శివ, వినోద్‌కుమార్, చంద్రశేఖర్ గౌడ్, రాములు, పంచాయతీ సిబ్బంది హన్మంతు,బాబు,ఎల్లమ్మ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

ఆర్కేపురం, డిసెంబర్ 6 : రక్తదానం చేసేందుకు యువత ముందుకు రావాలని షైన్ వేవ్ చారిటబుల్ సొసైటీ చైర్మన్ డాక్టర్ ముస్తఫా అన్నారు. శుక్రవారం కేఎల్-హైటెక్ సెక్యూర్ ప్రింట్ లిమిటెడ్ కంపెనీలో షైన్‌వేవ్ చారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డా.ముస్తఫా మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేసి ప్రాణదాతలుగా మారాలని సూచించారు.

యువతిని వేధిస్తున్న వ్యక్తిపై కేసు

బంజారాహిల్స్, డిసెంబర్ 6: ఫొటోలు బయటపెడుతానంటూ ఓ యువతిని వేధిస్తున్న వ్యక్తిపై జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. యూసుఫ్‌గూడలో నివాసం ఉంటున్న యువతి(22) గతంలో అమీర్‌బిన్ సిద్ధిఖీ అనే యువకుడితో సన్నిహితంగా ఉండేది. అయితే అతడి ప్రవర్తన నచ్చకపోవడంతో యువతి కొన్ని నెలలుగా అతడిని దూరం పెడుతున్నది. దీంతో కొన్నిరోజుల నుంచి తరచూ ఇంటికి వచ్చి న్యూసెన్స్‌కు పాల్పడుతుండటంతోపాటు అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడు. తనతో సన్నిహితంగా ఉండకపోతే నీ ఫొటోలు సోషల్ మీడియాలో పెడ్తానంటూ బెదిరింపులకు ఆమె కుటుంబసభ్యులపై కూడా దాడికి దిగుతున్నాడు. దీంతో బాధిత యువతి జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, బీఎన్ఎస్ 74,79, 78(2) సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

LOST OF DOCUMENTS
I, Sara Rajender S/o. Chatraji, R/o. Ram Nagar Colony, Pargi (M), Vikarabad Dist., I am the owner of open plot situated at near Pallavi Degree College, Pargi (V), Vikarabad, vide Register Sale Deed No's: **1545/2001**, Date: 07-08-2001 and **1011/2004**, Date: 26-05-2004. My original Plot Documents Misplaced / Lost at Pargi Town. If anybody found please Contact:
7981518424

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Before the Hon'ble Arbitrator / Dy. Registrar of Chits at Mahabubnagar
ARB. Claim No.272 of 2024
Between
SHIRIRAM RAGHAVENDRA CHITS BR. Mahabubnagar ... **Disputant**
And
Babhiya Nayak and others ... **Opponents**
To **NOTICE**
5. P. Anil S/o P. Benikya, Aged 27 years, Occ: Police Constabe No.10386, O/o Police Station at Bhaseerabad (V&M), Vikarabad (D), R/o H.No.2-93, PCM Thanda, Gurudotla (v), Dhavur (M), Vikarabad (D).
...Opponents 1 to 5
Claim for Recovery of Rs. 7,79,550/- (Rupees Seven Lakhs seventy nine thousand five hundred fifty only)
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No. 7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabubnagar on **28-12-2024** at **11-30A.M.** for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.
"By the order of the Arbitrator"
Mahabubnagar
S. MALLA REDDY Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415

హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో భారీ పేలుడు

జీఎంఆర్ ఉద్యోగినికి తీవ్ర గాయాలు

ఘటనా స్థలిని పరిశీలించిన ఏసీపీ కాశిరెడ్డి

పేలుడులో గాయపడ్డ జీఎంఆర్ ఉద్యోగిని సూర్యకళ

హయత్‌నగర్, డిసెంబర్ 6: హయత